ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.
9963891967



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి
ఆదివారం, ఏప్రిల్ 12, 2026 పేజీలు: 6


# వాట్సాప్‌లోనూ ఇంటర్ ఫలితాలు!

## నేడు విడుదల చేయనున్న ప్రభుత్వ సలహాదారు



**హైదరాబాద్, ఏప్రిల్ 11 :**
ఇంటర్ ఫలితాల ను వాట్సాప్‌లో ఏర్పాటు చేసిన మీసేవ చాట్‌బాట్ ద్వారా మన మొబైల్ ఫోన్లోనే తెలుసుకోవచ్చు. దీనికి సంబంధించిన సేవలను సచివాలయంలో ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శనివారం ఆవిష్కరించారు. ఆదివా రం వెలువడే ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం పరీక్షల ఫలితాలను విద్యార్థులు 'మీసేవ' వాట్సాప్ సేవల ద్వారా క్షణాల్లో తెలుసుకోవచ్చని మీసేవ కమిషనర్ రవికిరణ్ ఓ ప్రకటనలో వెల్లడించారు. దానికోసం విద్యార్థులు 80969 58096 నంబరును

### నియోజకవర్గాల పునర్విభజనలో సామాజిక

# న్యాయం జరగాలి

## జనాభా ప్రాతిపాదికన జరిగితే దక్షిణాదికి అన్యాయం..
## ఫూలే జయంతి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి



రవీంద్రభారతి, ఏప్రిల్ 11
కేంద్రప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజనను కేవలం జనాభా లెక్కల ప్రకారం కాకుండా, కులాలవారీగా, సామాజిక న్యాయం జరిగేలా చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజిస్తే దక్షినాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్నారు. రవీంద్రభారతిలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం జరిగిన మహాత్మా జ్యోతిరావు ఫూలే 199 జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దక్షిణాది రాష్ట్రాలు సామాజిక మార్పు కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని, వాటిని బలహీనపరిచేందుకు కేంద్రం ఆయా రాష్ట్రాల వాటాలో కోత విధిస్తోందని

# వరుణ కటాక్షం కరువే

**ఈ ఏడాది 21 జిల్లాల్లో లోటు వర్షపాతం..**
**12 జిల్లాల్లోనే సాధారణం**
**ప్రైవేటు వాతావరణ నిపుణుల అంచనా**
**నేడు, రేపు ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలకు**
**30 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్**

## వాతావరణశాఖ హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 11
: తెలంగాణలో ఈ ఏడాది 21 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదయ్యేందుకు అవకాశముందని.. కేవలం 12 జిల్లాల్లోనే సా?ధారణ స్థాయిలో వర్షాలు కురుస్తాయని ప్రైవేటు వాతావరణ నిపుణులు పేర్కొన్నారు. రాబోయే జూన్ నుంచి



# నియోజకవర్గాల పునర్విభజనలో సామాజిక న్యాయం జరగాలి

విమర్శించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపంలో కేంద్రానికి రూ.1 వెళ్తే.. 37 పైసలు మాత్రమే తిరగొస్తున్నాయని తెలిపారు. ఈ వివక్షపై సీడబ్ల్యూసీ సమావేశంలో చర్చించామన్నారు. దేశంలో బ్రిటీష్ పాలన తర్వాత కులగణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణేనని తెలిపారు. అసెంబ్లీ ఆమోదించి పంపిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించకుండా తొక్కిపెడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తులు మళ్లీ ఏకం కావాలని చూస్తున్నాయని బహుజనులు తమ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాలని కోరారు. పూలే ఆశయాల సాధనకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. చదువు ఒక్కటే బడుగు బలహీన వర్గాల తలరాతలను మార్చగలదన్నారు. కులం అనే సామాజిక వివక్షను సమాజం నుంచి కూకటివేళ్లతో సహా తొలగించాలని పిలుపునిచ్చారు. మహాత్మా పూలే ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ బండ ప్రకాశ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్లు, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివ్ష?సగౌడ్, గుజ్జ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రెండు వర్గాల మధ్య ఘర్షణ

రవీంద్రభారతిలో జరిగిన ఈ వేడుకల్లో ఘర్షణ వాతావరణం నెలకొంది. కార్యకర్తలకు సత్కారాలు జరుగుతున్న సమయంలో బీసీ సంఘాల నేతలు రెండు వర్గాలుగా విడిపోయి ఒకరినొకరు తోసుకుంటూ కొట్లాడుకునే వరకు వెళ్లారు. వేడుకలకు ప్రభుత్వం కేటాయించిన నిధులు, కార్యకర్తలకు అవార్డులు, సన్మానాల విషయంలో మేకపోతుల నరేం ద్ర, జాజుల శ్రీనివ్ష?సగౌడ్‌కు చెందిన వర్గాల మధ్య వివా దం చోటుచేసుకుంది. కార్యకర్తలకు ఆర్.కృష్ణయ్య, జాజుల శ్రీనివ్ష?సగౌడ్, మేకపోతుల నరేంద్ర నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఆందోళనకారుల ను బయటకు పంపడంతో గొడవ సద్దుమణిగింది.

సమ సమాజ స్థాపకుడు పూలే: కేసీఆర్

వర్ణ వివక్షకు వ్యతిరేకం గా పోరాడిన గొప్ప సామా జిక విప్లవకారుడు, సమ సమాజ స్థాపకుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కొనియాడారు. పూలే జయంతిని పురస్కరించుకుని శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

పూలేకు రేవంత్ నివాళులు

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీఎం రేవంత్ నివాళులర్పించారు. శనివారం ఢిల్లీలోని నివాసంలో ఎంపీ మల్లు రవితో కలిసి సీఎం పుష్పాంజలి ఘటించారు. అణగారినవర్గాల సామాజిక న్యాయం, మహిళా విద్య కోసం పూలే చేసిన విశేష కృషి అందరికీ మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఆయన స్ఫూర్తితో తెలంగాణలో సమగ్ర కుల గణన, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ వంటి పలు నిర్ణయాలు తీసుకున్నామని సీఎం పేర్కొన్నారు.

## తమిళనాట కాంగ్రెస్ గెలుపునకు బహుముఖ వ్యూహం: ఉత్తమ్‌కుమార్ రెడ్డి



చెన్నై, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): తమిళనాడులో ఈ నెల 23న జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు బహుముఖ వ్యూహం రూపొందిస్తున్నట్లు మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు అనుసరించాల్సిన విధివిధానాలను రూపొందించి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు ఆయన వెల్లడించారు. తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ సీనియర్ పరిశీలికుడిగా ఉత్తమ్‌ను కుమార్‌రెడ్డిని ఏఐసీసీ నియమించిన విషయం విదితమే. తమిళనాడు రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను స్టార్ క్యాంపెయ్నినర్లుగా కాంగ్రెస్ అధిష్ఠానం నియమించింది. అందులో భాగంగానే ఉత్తమ్ చెన్నైలో పార్టీ పరిశీలకులతో సమావేశమయ్యారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార వ్యూహం, సమన్వయంతోపాటు పార్టీ సంస్థాగత పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలపై తనతోపాటు ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన ముకుల్ వాస్నిక్, ఖాజా మొహినుద్దీన్‌తో కలిసి సమీక్షించినట్టు తెలిపారు.

# వరుణ కటాక్షం కరువే

సెప్టెంబర్ వరకు సాగే నైరుతి రుతుపవనాలకు సంబంధించి తాజా అంచనాలను వారు విడుదల చేశారు. ముఖ్యంగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదు కావచ్చని 'తెలంగాణ వెదర్‌మ్యాన్' విశ్లేషణలు స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్రంలో జూన్ నుంచి సీజన్ ముగిసే వరకు సగటు సాధారణ వర్షపాతం 880 మి.మీ.గా ఉంటుంది. అయితే గత రెండేళ్లలో ఇంతకు మించి అధికంగా నమోదైంది. 2024-25 సంవత్సరంలో 1072 మి.మీ. నమోదు కాగా 2025-26లో 1198 మి.మీ. నమోదైంది. ముఖ్యంగా గతేడాది రికార్డు స్థాయిలో వర్షాలు కురిశాయి.

సాధారణ వర్షాలు కురిసే జిల్లాలివీ..

రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, సిద్దిపేట, మెదక్, వికారాబాద్ జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదు కానుంది. దీనివల్ల ఖరీఫ్ సాగుకు సానుకూల పరిస్థితులు ఏర్పడనున్నాయి.

లోటు వర్షపాతం నమోదయ్యే ప్రాంతాలివే..

దక్షిణ తెలంగాణలోని కొన్ని జిల్లాలు, పశ్చిమ సరిహద్దు జిల్లాల్లో వర్షాలు కొంతమేర తక్కువగా ఉండొచ్చు. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల, వనపర్తి, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, జనగాం, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో కూడా సాధారణం కంటే తక్కువ వర్షాలు కురిసేఅవకాశం ఉందని తెలిపారు. కురవాల్సిన దాని కంటే మైనస్ 20-59 శాతం తక్కువగా వర్షం పడడాన్ని లోటు వర్షపాతంగా పిలుస్తారు. అంటే 21 జిల్లాల్లో 701 నుంచి 361 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ఇక సాధారణమంటే ం19 నుంచి - 19 వరకు కురిసే వర్షపాతం అన్నమాట. మొత్తానికి ఈ ఏడాది వరుణుడు తెలంగాణపై మిశ్రమ ఫలితాలను చూపించనున్నాడు.

నేడు, రేపు మండే ఎండలు

ఆది, సోమవారాల్లో 30 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను వాతావరణ శాఖ జారీ చేసింది. ముఖ్యంగా జగిత్యాల, పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాల్లో 43 డిగ్రీల వరకు చేరే అవకాశం ఉందని హెచ్చరించింది. శనివారం 30 జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోటలో అత్యధికంగా 41.7 డిగ్రీలు నమోదైంది.



# వాట్సాప్‌లోనూ ఇంటర్ ఫలితాలు!

'మీసేవ తెలంగాణ' పేరుతో సేవ్ చేసుకుని, ఆ నంబరుకు వాట్సాప్ నుంచి హాయ్ అని మెసేజ్ పంపాలి. ఆ తర్వాత స్క్రీన్‌పై ఇంటర్ ఫలితాల లింక్‌ను ఎంపిక చేసుకుని తమ హాల్‌టికెట్ నెంబర్, పుట్టినరోజు వివరాలను నమోదు చేస్తే క్షణాల్లో మీసేవ చాట్‌బాట్ ఫలితాలనందిస్తుంది. కాగా ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు ఆదివారం వెలువడనున్నాయి. ఉదయం 11 గంటలకు ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో నిర్వహించనున్న కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఫలితాలు విడుదల చేస్తారని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా, డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన దోస్త్ షెడ్యూల్ సోమవారం విడుదల చేయనున్నారు.



# శిథిలమైన విద్యుత్ స్తంభాల తొలగింపు

## – కొత్త పోల్స్ ఏర్పాటు



**కామారెడ్డి రూరల్ 11 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం కోటాలపల్లి గ్రామంలో ప్రమాదకరంగా మారిన పాత, శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో కొత్తగా విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేశారు. గ్రామంలో చాలా కాలంగా పాడైపోయిన ఈ స్తంభాలు ఎప్పుడు కూలిపోతాయో అన్న భయంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్ తక్షణ చర్యలు చేపట్టి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పాత స్తంభాలను తొలగించి కొత్త పోల్స్ ఏర్పాటు చేయించారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాల వల్ల విద్యుత్ సరఫరా మరింత సురక్షితంగా ఉండటంతో పాటు ప్రమాదాలు నివారించబడతాయని గ్రామస్థులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ సభ్యుడు కల్లూరు గంగయ్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ తీసుకుంటున్న చర్యలను ప్రజలు అభినందించారు.

# ఉగ్రవాయి గ్రామంలో జ్యోతిరావు పూలే జయంతి

**కామారెడ్డి రూరల్ 11 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో మహనీయ సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాల ప్రాంగణంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో సర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యా విస్తరణ, సమాన హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు.

అలాగే గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జ్యోతిరావు పూలే ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు.



ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

# మాచారెడ్డి చౌరస్తాలో రోడ్డు భద్రత వేసవి జాగ్రత్తలపై అవగాహన

## – హెల్మెట్ ఉపయోగంపై డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దు
## – కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఆదేశానుసారం

**మాచారెడ్డి ఏప్రిల్ 11. (ప్రజాజ్యోతి)**

మాచారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్ చూచన మేరకు పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930 ఓటీపీ లు ఎవరికీ చెప్పవద్దని అత్యవసర సమయంలో డయల్ 100 కాల్ చేయాలని మహిళలకు రక్షణగా షి టీమ్ నం:972686094 అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం హెల్మెట్ ధరించాలని వేసవి కాలంలో తగు జాగ్రతలు తీసుకువాలని పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి. ప్రభాకర్.సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీరాజాం బ్లూ కోట్స్ పిసి. నర్సయ్య. మరియు వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

**గాంధారి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలం గుడిమేట్ గ్రామ సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం..మతు సంగం గ్రామానికి చెందిన భీమయ్య తన బైక్పై గుడిమెట్ నుండి స్వగ్రామానికి వెళ్తుండగా, మార్గమధ్యంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న చేద్మల్ గ్రామానికి చెందిన పోచయ్యను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో భీమయ్య తలకు తీవ్ర గాయాలు కావడంతో పాటు శరీరంలోని పలు భాగాల్లో దెబ్బలు తగిలాయి. అలాగే పోచయ్య నడుముకు తీవ్ర గాయం అయినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న 108 అత్యవసర సిబ్బంది ఈ ఎం టి సురేష్, పైలట్ నరేష్ వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని బాధితులకు ప్రాథమిక చికిత్స అందించారు. వైద్యుల సూచన మేరకు భీమయ్యకు రక్తస్రావం ఆగేందుకు కట్టు కట్టి, నొప్పి తగ్గించే ఇంజెక్షన్లు ఇచ్చారు. ఇద్దరికీ మెడకు సపోర్ట్ ఇచ్చి జాగ్రత్తగా అంబులెన్స్లో తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బాధితులను కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు



# తిప్పారంలో ఉచిత వైద్య శిబిరం

## భారీగా తరలివచ్చిన ప్రజలు





**గాంధారి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని తిప్పారం గ్రామంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. మల్లారెడ్డి నారాయణ దవాఖాన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో వందలాది మంది గ్రామస్థులు తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరానికి హాజరైన రోగులను నిపుణులైన వైద్య బృందం క్షుణ్ణంగా పరిశీలించారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి తగిన సలహాలు సూచనలు అందించడమే కాకుండా, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. వైద్య సేవలు పొందేందుకు ఉదయం నుండే గ్రామస్థులు పెద్ద సంఖ్యలో శిబిరానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రమోద మాధవరావు,ఉప సర్పంచ్ శ్రావణ్,మల్లారెడ్డి నారాయణ దవాఖాన వైద్య బృందం, గ్రామ ప్రముఖులు మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు. గ్రామస్థుల సౌకర్యార్థం ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల సర్పంచ్ ప్రమోద మాధవరావు హర్షం వ్యక్తం చేస్తూ, వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# గాంధారి ఎస్.ఐ. మహేందర్కు బీసీ సంక్షేమ సంఘం ఘన సన్మానం

**గాంధారి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల నూతన ఎస్.ఐ.గా బాధ్యతలు చేపట్టిన మహేందర్ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సన్మాన అనంతరం ఎస్.ఐ. మహేందర్ మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా పారదర్శకమైన పోలీస్ వ్యవస్థను అందిస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తనను గౌరవించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు నేరెళ్ల సంతోష్, ఉపాధ్యక్షులు చీమలవార్ శ్రీనివాస్, సెక్రటరీలు నస్కంటి రవి, సామల రాజు, టౌన్ ఉపాధ్యక్షులు తాటిపాముల శివకుమార్, సెక్రటరీలు ఆరెకటిక మోతిలాల్, తూర్పు రమేష్, యూత్ అధ్యక్షులు సిందే నితిన్ కుమార్, ఉపాధ్యక్షులు పనకంటి నవీన్, సెక్రటరీ తాటిపాముల సత్యం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆకుల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# గాంధారిలో ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

## రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు





**గాంధారి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)**
మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం గాంధారి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సంఘ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ, 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించిన జ్యోతిబాపూలే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, ఉచిత విద్యకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. సత్యశోధక సమాజాన్ని స్థాపించి అంటరానితనం నిర్మూలనకు, మహిళా విద్యకు ఆయన చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు. నేడు ఆయన స్ఫూర్తితోనే ఎం జె పి గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయబడి, బహుజన బిడ్డలకు నాణ్యమైన విద్య అందుతోందని పేర్కొన్నారు.జయంతి వేడుకల్లో భాగంగా నాయకులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్యులతో కలిసి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం గాంధారి మండల అధ్యక్షులు నేరెళ్ల సంతోష్, ఉపాధ్యక్షులు చీమలవార్ శ్రీనివాస్, సెక్రటరీలు నస్కంటి రవి, సామల రాజు పాల్గొన్నారు. వీరితో పాటు టౌన్ ఉపాధ్యక్షులు తాటిపాముల శివకుమార్, సెక్రటరీలు ఆరెకటిక మోతిలాల్, తూర్పు రమేష్, యూత్ అధ్యక్షులు సిందే నితిన్ కుమార్, ఉపాధ్యక్షులు పసకంటి నవీన్, సెక్రటరీ తాటిపాముల సత్యం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆకుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ బాటిల్ లు వితరణ



**రామారెడ్డి ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని ఉప్పల్వాయి గ్రామంలోని ఇటుక బట్టి ల వద్ద ఉన్న ఆవాస ప్రాంత పాఠశాలను సందర్శించిన మండల ఎంఈఓ ఆనంద్ రావు ఈ సందర్భంగా ఎండాకాలం సమీపిస్తున్న సందర్భంగా పాఠశాలలోని పిల్లలకు వాటర్ బాటిల్స్ ను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఆర్పి మహమూద్, పాఠశాల వివి సువర్ణ, ఇటుక బట్టి వర్కర్స్, పాఠశాల పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు విడుదల

**-6 వ తరగతి పరీక్ష ఏప్రిల్ 19న 10 నుండి 12 గంటల వరకు**
**-7 నుండి 10 వ తరగతి పరీక్ష ఏప్రిల్ 19 మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు -ప్రిన్సిపల్ వెల్లడి**



**సదాశివనగర్, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ ఆదర్శ పాఠశాల 2026-27 సంవత్సరం కు గను హాల్ టికెట్ విడుదలయని సదాశివనగర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రాజారెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ ఆదర్శ పాఠశాల ఎంట్రెన్స్ ఎగ్జామ్ 2026-27 సంవత్సరం కు 6 వ తరగతి, 7 నుండి 10 వ తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19 న జరిగే ప్రవేశ పరీక్షల హాల్ టికెట్లు విడుదలయ్యాయని అన్నారు. అప్లై చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు మిమి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని తెలియపరిచారు. ఏప్రిల్ 19 న ఆరవ తరగతి పరీక్ష ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించబడును అలాగే అదే రోజు మధ్యాహ్నం 7 నుండి 10 వ తరగతి బ్యాక్లాగ్ వేకెన్సీ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. అప్లై చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలి తెలియజేశారు.

# గాంధారిలో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ మదేశ్ రాజు - సీతలాదేవి 23వ వార్షికోత్సవాలు

## సర్పంచ్ రేణుక -సంజీవ్ యాదవ్ కు రజక సంఘం ప్రత్యేక ధన్యవాదాలు




**గాంధారి, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి )**
గాంధారి మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ మదేశ్ రాజు మరియు సీతలాదేవి వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 23వ వార్షికోత్సవాలు రెండు రోజుల పాటు (ఏప్రిల్ 11 నుండి ఏప్రిల్ 12 వరకు) కన్నులపండుగగా సాగనున్నాయి.ఏటా సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి గాంధారి సర్పంచ్ మమ్మాయి రేణుక - సంజీవ్ యాదవ్ దంపతులు తమ సంపూర్ణ సహకారాన్ని అందించారు. ఉత్సవాల విజయవంతానికి కృషి చేస్తున్న సర్పంచ్ దంపతులకు మరియు ఇతర దాతలకు స్థానిక రజక సంఘం ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.వార్షికోత్సవానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గాంధారి రజక సంఘం అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. ఆదివారం వరకు కొనసాగే ఈ వేడుకల్లో భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# మండుటెండలో కంటతడి పెట్టించే దృశ్యం...

**సదాశివనగర్, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండలం మల్లుపేట్ గ్రామ స్టేజి కి ఎదురుగా ఉన్న కాశ్మీర్ టు కన్యాకుమారి ఎన్ హెచ్ 44 రోడ్డు పక్కన తీవ్ర ఎండను సైతం లెక్కచేయకుండా మండుటెండకు పనిచేస్తున్న పంచర్ టైర్, ట్యూబులను ఎండ తీవ్రతకు రక్షణగా మార్చుకోగా ఈ దృశ్యం కంటతడి పెట్టిస్తుంది ఎండ తీవ్రతకు వాహన రాకపోకలు నిలిచిపోగా షాప్ నిర్మానుషంగా మారగా కంటతడి కలిగిస్తుంది.



# నవజాత శిశువుల్లో రోగనిరోధక శక్తిని పెంచాలి...

## -సీడీపీఓ ప్రసన్న

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్11(ప్రజాజ్యోతి);**
నవజాత శిశువుల్లో రోగనిరోధక శక్తిని పెంచాలని ఎల్లారెడ్డి సీడీపీఓ ప్రసన్నఅన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోషణ్ పక్వాడా కార్యక్రమంను శనివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని జలాల్ పూర్ గ్రామంలోని అంగన్ వాడి కేంద్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పోషణ్ పక్వాడా కార్యక్రమంను రాష్ట్రంలో15 రోజుల పాటు,వివిధ విషయాలపై నిర్వహిస్తామని పేర్కొన్నారు.గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు 1000రోజుల ప్రాముఖ్యతను వివరించారు.మహిళలు గర్భిణిగా గుర్తించబడిన నుండి శిశువు 2 సంవత్సరాల వయస్సు వరకు అందించే ఆహారంపై అవగాహనా కల్పించారు.గర్భిణీలు ప్రసవం అయిన 1గంటలోపే శిశువుకు ముర్రుపాలు తాగించాలని తద్వారా రోగనిరోధక శక్తీ పెరుగుతుందని అన్నారు.శిశువుకు ఆరు నెలల వరకు తల్లిపాలు అందించాలని,7వ నెల నుంచి బాలామృతం ఉగ్గు లాంటి ఆహారం అందించాలని గర్భిణీలకు సూచించారు.పిల్లలకు బయట ఆహారం అందించవద్దని,బయట ఆహారం వలన పిల్లల ఎదుగుదలకు ఆటంకం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,సూపర్ వైజర్ హారతి,అంగన్ వాడి కార్యకర్త భూదేవి,మనోరంజని,చిట్టవ్వ,మహిళలు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.

**రెంజల్, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండలం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రెంజల్, సాటాపూర్, తాడ్ బిలోలి గ్రామాలలో ఉన్నతాధికరుల ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో రైతులు పండించిన వరి ధాన్యం దళారులకు విక్రయించి అధిగ లాభాలు పొందలేక నష్టపోతున్న సందర్భంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరతో పాటు అధిక లాభాలు పొందాలనే సంకల్పంతో ప్రభుత్వం నిర్ణయించిన ధర మేరకు ఏ గ్రేట్ 2389/- కామన్ రకం 2,369/- రూపాయలకు కొనుగోలు కేంద్రలలో విక్రయించి అధిక లాభాలు సొంతం చేసుకోవాలని సూచించారు. రైతులకు సౌకర్యాల పట్ల నిర్లక్ష్యం వహించకుండా గోనె సంచులు, హమాలిలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని పిఎసిఎస్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్, రామావతి,మాజీ ఎంపీపీ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అధ్యక్షులు మోబిన్ ఖాన్,సాటాపూర్ సర్పంచ్ లచ్చావర్ సుహాసినినితిన్,మాజీ సర్పంచ్ జావిదోద్దిన్,రెంజల్ సర్పంచ్ లలితాహన్మాండ్లు (బుజ్జి ),బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి నాగభూషణం రెడ్డి, ఉపసర్పంచ్ శీలం



మానస రాకేష్ రెడ్డి, దండిగుట్ట సర్పంచ్ ధనుంజయ్,మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ పిఎస్ఎస్ అధ్యక్షులు జి సాయ రెడ్డి, సి డి సి మాజీ డైరెక్టర్ సాయిబాబా గౌడ్, బొడ్డోళ్ళ సాయిలు, కంఠం గంగారాం,కుర్మా సాయిలు,రాజు, అనిల్,జాడి సాయిలు, ప్రేమ్ కుమార్,రాకేష్,ఆనంద్, పి ఎస్ సి ఎస్ సీఈవో ఇంద్రసేన్, సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు...



**సదాశివనగర్, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)**
మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు సదాశివనగర్ మండలం వివిధ గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సంఘ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ, 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించిన జ్యోతిబాపూలే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, ఉచిత విద్యకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. సత్యశోధక సమాజాన్ని స్థాపించి అంటరానితనం నిర్మూలనకు, మహిళా విద్యకు ఆయన చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు. నేడు ఆయన స్ఫూర్తితోనే సదాశివనగర్ మండలం ముడేగాం, బొంపల్లి, పద్మాజీ వాడి, కుప్రియాల్, మర్కల్ వివిధ గ్రామాలలో జయతి వేడుకలు ఘనంగా జరిగాయి.

## పూలే 199వ జయంతి వేడుకలు

**కమ్మర్ పల్లి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):**
కమ్మర్ పల్లి మండలంలో ని అర్ అర్ నగర్ లో జ్యోతి రావు పూలే 199వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా పంచాయతి ఆవరణలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి సర్పంచ్ సుశీల సాయన్న ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థినులు పూలే జీవిత విశేషాలపై ప్రసంగాలు, నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాఘవేంద్ర,, ఉప సర్పంచ్ ప్రసాద్, మహిళ సంఘము జ్యోతి, సత్య శ్రీ పాల్గొన్నారు.



# రైతులు ఐకెపి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**మోర్తాడ్ ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి )**
రైతులు ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఐకెపి మరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య పేర్కొన్నారు.శనివారం మోర్తాడ్ మండలంలోని వడ్యాట్ మోర్తాడ్ సుంకెట గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక సర్పంచ్లు ఇతర నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్ కు 2389 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయలు మద్దతు ధర ఇస్తుందని అన్నారు.రైతులు నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తద్వారా ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలన్నారు. ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న మూడు గ్రామాల సర్పంచ్ డైరెక్టర్లు మహిపాల్



నవిద్ రంజిత్ ఉప సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు వై శ్రీ, ముత్యాల రాములుపుప్పాల అశోక్ నవీన్ ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్ సీసీలు తడకల శ్రీనివాస్ మహేందర్ గాజుల శ్రీనివాస్ సంతోష్ ఆయా గ్రామాల మహిళా సమాఖ్య ప్రతినిధులు మహిళలు రైతులు పాల్గొన్నారు.

## మోర్తాడ్ లో మహాత్మ జ్యోతిరావు పూలే199వ ఘనంగా జయంతి

**మోర్తాడ్ ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి )**
మోర్తాడ్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ గర్ల్స్ పాఠశాలలో పాఠశాల సిబ్బంది మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి శనివారం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి మహిళల విద్యాభివృద్ధికి చేసిన సేవలను వివరించారు. విద్యార్థినులు ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. అలాగే సేవలను కూడా స్మరించుకున్నారు.కార్యక్రమంలో విద్యార్థినులు పూలే జీవితం సేవలపైప్రసంగాలు పెంపొందించాల్సిన అవసరాన్ని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎన్ అశోక్ అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్యాభివృద్ధికి చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మామిడి రవీందర్ శ్యామ్ రాజుకుమార్ రామ్ సాయిరామ్ దీపిక అనిత భూలక్ష్మి,మూర్తి మరియు ప్రాథమిక పాటశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# బోధన్‌లో ఘనంగామహాత్మ జ్యోతిరావు పూలే జయంతి






**ప్రజా జ్యోతి. బోధన రూరల్. ఏప్రిల్ 11.,**
మహారాష్ట్రకు చెందిన ప్రముఖ భారతీయ సంఘసంస్కర్త మేధావి మరియు రచయిత ఆయన మహాత్మా జ్యోతిరావు పూలే 1827 నా జన్మించారు ఆయన దినోత్సవం పురస్కరించుకొని సాయి ఆదర్శ యువతీ మండలి అధ్యక్షురాలు 200 వా జయంతిని ఘనంగా నిర్వహించారు. మహిళవిద్యను ప్రోత్సహించారు. మహిళా సాధికారత ,కుల వ్యవస్థ, మరియు అంటరానితనం నిర్మూలనలో ఆయన ఎన్నో విప్లవాత్మక ప్రయత్నాలు చేశారు. 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు. 1888లో ఆయనకు మహాత్మా అనే బిరుదుని ప్రధానం చేశారు. ఈరోజు ఆయన 200 జయంతిని పురస్కరించుకుని జ్యోతిబాపూలే జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది పాల్గొన్నవారు పూజ, మదన్ సింగ్, రణవీర్, అన్విత్, అనీఫా, ఖాజాబీ, ముదబిర్, మాస్,మారుతి, చిక్కి, అక్షయ్ లు పాల్గొన్నారు.